షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
1 YEAR HAPPY WORK ANNIVERSARY...
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 2  సంచిక : 47  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  శనివారం 18 జనవరి 2025  పేజీలు 8  : వెల 5/-   ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 18 january 2025 PAGES : 8 PRICE : 5/-

## వచ్చే విద్యా సంవత్సరం నాటికి
# తల్లికి వందనం

- పీఎం కిసాన్ పథకం డబ్బులు వేసిన వెంటనే.. అన్నదాత సుఖీభవ
- ఏపీ కేబినెట్ సంచలన నిర్ణయాలు..
- గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల హేతుబద్ధీకరణ
- పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు స్థలం
- అభ్యంతరం లేని ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణ
- 62 నియోజకవర్గాల్లో కొత్తగా 63 అన్న క్యాంటీన్ల ఏర్పాటు
- షేధిత జాబితా నుంచి తొలగించిన భూములపై అధ్యయనానికి మంత్రుల కమిటీ
- మంత్రి వర్గంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలు, పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణ పనులు, పేదలకు భూమి పంపిణీ వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో.. తల్లికి వందనం పథకం అమలు విషయంపై సీరియస్ డిస్కషన్ నడిచింది. వచ్చే విద్యా సంవత్సరం నాటికి తల్లికి వందనం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం డబ్బులు వేసిన వెంటనే.. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్నదాత సుఖీభవ వేయాలని నిర్ణయించారు. ఇక పోలవరం డయాఫ్రామ్ వాల్‌ను వెంటనే ప్రారంభించామని నిర్ణయించారు. రాధాజాని అమరావతి పనులు కూడా వెంటనే ప్రారంభమవుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కేబినెట్ భేటీలో చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం పేదలకు - మిగతా3లో



## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- సంవత్సరాల తరబడి ఉద్యోగుల కేసులు పెండింగ్‌లో ఉండటంపై ఆయన కన్నెర్ర
- ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయో.. వాటి వివరాలేంటో నివేదిక సిద్ధం చేయాలి
- ఉద్యోగుల పనితీరుపై సునిశితమైన విజిలెన్స్ ఉండాలి
- వారు అప్రమత్తంగా, అత్యుత్తమంగా పని చేయడానికి ఇది ఉపకరిస్తుంది
- విజిలెన్స్ పెండింగ్ కేసులపై నివేదికను మూడు వారాల్లో ఇవ్వాలి

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంవత్సరాల తరబడి ఉద్యోగుల కేసులు పెండింగ్‌లో ఉండటంపై ఆయన కన్నెర్ర జేశారు. ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయో.. వాటి వివరాలేంటో నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీశాఖ ముఖ్య కార్యదర్శులకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగుల పనితీరుపై సునిశితమైన విజిలెన్స్- మిగతా3లో



## 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

- ఈ నెల 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు
- ఈసారి రెండు విడతలుగా పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు
- జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత సమావేశాలు
- ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్
- మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు

## రష్యా తరుపున యుద్ధంలో పోరాడి 12 మంది భారతీయులు మృతి

- రష్యా తరపున యుద్ధం చేస్తున్న 16 మంది భారతీయులు మిస్సింగ్
- ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో రష్యా తరపున పోరాడుతున్న భారతీయులు
- ఇప్పటివరకు 12 మంది మృతి
- రష్యా సైన్యం నుంచి బయటకు వచ్చిన 96 మంది



## మహిళా సాధికారికత లక్ష్యంగా



- మహిళలకు రూ.2,500 సాయం, గ్యాస్ బండపై రూ.500 సబ్సిడీ
- నగర వాసుల జీవన ప్రమాణాలు మెరుగుపరచేందుకు కొత్తగా చర్యలు
- బడుగు వర్గాలతో సహా సమాజంలోని అన్నివర్గాలను సంక్షేమానికి పార్టీ కృషి

## ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద స్కామ్

- ఇది నకిలీ స్కామ్ అని సుప్రీంకోర్టు ధృవీకరించడం తనకు సంతోషంగా ఉంది
- ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేయడంలేదు
- ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్



# ప్లాంట్‌కు ఊపిరి




- రూ.11,440 కోట్ల ప్యాకేజ్
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ అధికారికంగా వెల్లడి
- వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించినందుకు గాను ప్రధాని మోదీకి ఎక్స్ వేదికగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు
- విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉంది: మోదీ
- విశాఖ ఉక్కు పరిశ్రమపై కేంద్రం కరుణ
- రూ.11.440 కోట్లతో భారీ ప్యాకేజి ప్రకటన
- ప్రధాని మోదీకి, కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతున్న కూటమి నేతలు

**విశాఖపట్నం**

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం శుభవార్త చెప్పింది. స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీని కేంద్రం ప్రకటించింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ అధికారికంగా వెల్లడించారు. ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిసినప్పుడు స్టీల్ ప్లాంట్‌కు ఆర్థిక ప్యాకేజ్ ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈ క్రమంలో స్టీల్ ప్లాంట్ ఆపరేషనల్ పేమెంట్స్ కోసం రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజ్ ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించినందుకు గాను ప్రధాని మోదీకి ఎక్స్ వేదికగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు. "విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఊపిరి పోసేలా రివైవల్ ప్యాకేజీ ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు. నష్టాలను అధిగమించి, ప్లాంట్ పూర్తి స్థాయి ఉత్పాదనతో లాభాల బాట పెట్టేందుకు ఈసాయం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆకాంక్షల పట్ల ఎన్డీయే ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం" అంటూ కేంద్రమంత్రి రామ్మోహన్ - మిగతా3లో

## ఇద్దరు పిల్లలు ఉంటేనే ఎన్నికల్లో పోటీ

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్త చట్టం తెస్తాం
- భవిష్యత్‌ను ఊహించి అభివృద్ధి ప్రణాళికలు
- రాష్ట్రంలో జనాభా పెంచేందుకు ప్రోత్సాహకాలు
- అమరావతి, పోలవరం నిర్మాణ పనులు వేగవంతం
- పోలవరం నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకెళ్తే రాష్ట్రం సస్యశ్యామలం



**అమరావతి**

ఇద్దరు పిల్లలు లేకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా చట్టం తెస్తామని, భవిష్యత్‌ను ఊహించి అభివృద్ధి ప్రణాళికలు చేస్తున్నామని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జనాభా పెంచేందుకు ప్రోత్సాహకాలు ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అమరావతి, పోలవరం నిర్మాణ పనులు వేగవంతం చేశామని, పోలవరం నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకెళ్తే రాష్ట్రం సస్యశ్యామలం - మిగతా3లో

# వచ్చే విద్యా సంవత్సరం నాటికి తల్లికి వందనం

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చేందుకు వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

**1.వ్యవసాయం మరియు సహకార శాఖ......**

-2024-25 ఖరీఫ్ ధాన్యం సేకరణ కార్యకలాపాలు కొనసాగించేందుకు అవసరమైన నిధులను నేషనల్ కోఆపరేటివ్ డవలెప్మెంట్ కార్పొరేషన్ నుండి ఎ.పి. స్టేట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ అదనపు ఋణ సౌకర్యంగా రూ.700 కోట్ల మేర ఋణాన్ని పొందేందుకు (ఇప్పటికే పొందిన రూ.6000.00 కోట్ల రుణానికి అదనంగా) ప్రభుత్వ హామీని పొడిగించడం మరియు ప్రభుత్వ గ్యారంటీ కమీషన్‌ను మాఫీ చేయడంతో పాటు ఆ నిధులను %ూూా% స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు బదిలీ చేయడం కోసం చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

-దేశంలో ఎక్కడా లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలు మరి కొన్ని సందర్భాల్లో కేవలం 6 లేక 7 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి సొమ్మును జమచేస్తున్నది కూటమి ప్రభుత్వం.

-ఈ సీజన్ లో 28,083,238 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని దాదాపు 4.6 లక్షల మంది రైతుల నుండి సేకరించి వారికి రూ.6,469 కోట్లను చెల్లించడం జరిగింది.

-ఇంకా కొంత ధాన్యాన్ని సేకరించాలనే లక్ష్యంతో ఈ ఋణాన్ని తీసుకోవడం జరుగుచున్నది.

-ప్రస్తుత సీజన్ లో ధాన్య సేకరణ విషయంలో ఎదురైన మాయిచ్చర్ సమస్యను వచ్చే సీజన్ లో అధిక మించే విధంగా మాయిచ్చర్ ఫుల్ ప్రూఫ్ విదానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

2.ఇంధన శాఖ

-ఏపీ ఫెర్రో అల్లాయ్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అభ్యర్థనపై జీఓ నెం 26 శక్తి (పవర్-%×××%) విభాగం, తేదీ: 16.11.2023 లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం తేదీ.31-03-2025 వరకు టారిఫ్ %ు% విద్యుత్ సుంకంలో అదే తగ్గింపును కొనసాగించేందుకు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-దీని మూలంగా దాదాపు రూ.300 కోట్ల మేర అదనపు భారం ప్రభుత్వం మీద పడుతుంది.

-ఈ ఫెర్రో అల్లాయ్స్ లో పని చేస్తున్న దాదాపు 40 వేల మంది ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

-ఉమ్మడి రాష్ట్రంలో గతంలో పల్వంచలోని నవబాగ్ ఫెర్రో అల్లాయ్స్ కు కూడా ఇటు వంటి సహకారాన్ని ఈ ప్రభుత్వం అందించడం జరిగింది.

3.పురపాలక - పట్టణాభివృద్ధి శాఖ

-వివిధ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిలో మిగిలిన 62 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 63 అన్నా క్యాంటీన్‌లను (ఒక్కో అన్న క్యాంటీన్ ను రూ.61 లక్షలతో) మొత్తం అంచనా వ్యయం రూ.38.43 కోట్లతో ఏర్పాటు చేసేందుకు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

-రాష్ట్రంలో ఇప్పటికే 203 అన్నా కాంటిన్లను ఏర్పాటు చేయడం జరిగింది.

-పూటకు కేవలం రూ.5/- లకే కడుపు నిండా శుచి కరమైన భోజనం పెట్టే మహత్తర కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది.

-ఈ క్యాంటీన్ల నిర్వహణను మరింత మెరుగు పర్చేందుకు ప్రత్యేకంగా సొసైటీని ఏర్పాటు చేయాలని, ఒక మేనేజ్మెంట్ కమిటీ, ఒక ఎడ్వైజరీ కమిటీని కూడా ఏర్పాటు చేసే ప్రతిపాదనలను రూపొందించాలని సి.ఎం.సూచించారు.

4.జలవనరుల శాఖ

-నాగావళి నదిపై సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్ట్ ఎడమవైపు హెడ్ స్లూయిస్‌కు ఎడమవైపు 1.0 మెగావాట్ల మినీ హైడల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్‌కు చెందిన %వీ/ం% మే ఎన్‌కాన్స్ (%ూా%) లిమిటెడ్‌కు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ జారీ చేసేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

5.జలవనరుల శాఖ

-నాగావళి నదిపై సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్ట్ ఎడమ హెడ్ స్లూయిస్‌కు కుడివైపున 2.7 మెగావాట్ల మినీ హైడల్ స్కీమ్‌ను ఏర్పాటు చేయడానికి మే ఎన్‌కాన్స్ లిమిటెడ్‌కు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ జారీ చేసేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-ఈ మినీ హైడల్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం వల్ల పర్యావరణ అనుకూల గ్రీన్ పవర్ ఉత్పత్తికి అవకాశం కలుగుతుంది.

-ప్రాజెక్ట్ సమీప ప్రాంతాల్లో వోల్టేజ్ పరిస్థితులను మెరుగుపడటంతో పాటు స్థానికంగా ఉపాధి కల్పన, వ్యవస్థాపకత అభివృద్ధి మరియు నీటి రాయల్టీ ద్వారా ప్రభుత్వానికి అదనపు ఆదాయం చేకూరనుంది.

-భవిష్యత్తులో ఏర్పాటు చేసే చిన్న చిన్న పవర్ ప్లాంట్లలో ఎస్.హెచ్.జి. మహిళలను భాగస్వామ్యం చేయడం ద్వారా ఉపాధి కల్పిస్తూ మహిళా సాధికారత సాధనకు తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

6.జలవనరుల శాఖ%ూ.

%-గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం తాడేపల్లి గ్రామ పరిధిలో ప్రకాశం బ్యారేజీకి దిగువన కృష్ణా నదికి కుడి మార్జిన్ లో 0.9 %ఖవీ% నుండి 2.61 %ఖవీ% వరకు వరద రక్షణ గోడ నిర్మాణ పనులకు రూ.294.20 కోట్లతో పరిపాలన అనుమతి మంజూరీ కోసం చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

-ప్రతి ఏడాది వర్షాకాలంలో కృష్ణా నది వరద ఉధృతి కారణంగా తాడేపల్లి పరిధిలోని సుందరయ్య నగర్, మహాబాడు కాలనీ తదితర ప్రాంతాలు ముంపునకు గురై బడుగు, బలహీన వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వరద సమయంలో ఈ ముంపు ప్రాంతాల వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయక పునరావాస కార్యక్రమాలను నిర్వహించాల్సి వస్తున్నది.

-విజయవాడ వద్ద కృష్ణా నది ఎడమవైపు మార్జిన్ లో వరద రక్షణ గోడను నిర్మించడం వల్ల గత ఏడాది సెప్టెంబరులో కృష్ణా నది వరద సమయంలో 11.43 లక్షల క్యూసిక్కుల వరద ప్రవాహం వచ్చినప్పటికీ కృష్ణ లంక, రాణీగారి తోట తదితర పల్లపు ప్రాంతాలు ముంపుకు గురికాకుండా కాపాడటం జరిగింది. -ఇదే తరహాలో కృష్ణా నది కుడివైపు మార్జిన్ లో ప్రకాశం బ్యారేజ్ దిగువన కూడా శాశ్వత ప్రాతిపదికన వరద రక్షణ గోడను నిర్మించాలని తాడేపల్లి పరిధిలోని సుందరయ్య నగర్, మహాబాడు కాలనీ తదితర పల్లపు ప్రాంతాల ప్రజలు చేసిన విజ్ఞప్తి మేరకు ఈ వరద రక్షణ గోడ నిర్మాణానికి మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

7.రెవిన్యూ శాఖ ( రెవిన్యూ - స్టాంప్స్).

-ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ - స్పెషల్ పర్పస్ వెహికల్ కు వైఎస్ఆర్ కడప జిల్లా సి.కె.దిన్నె మండలం కొప్పర్తి మరియు తాడిగొట్ల గ్రామాల్లోని 2,595.74 ఎకరాల భూమిని %ూా××జ% బదిలీ చేసేందుకు అవసరమైన సేల్ డీడ్ ఎగ్జిక్యూషన్ కు ఇండియన్ స్టాంప్ యాక్ట్, 1899లోని సెక్షన్ 9(1)(ఎ) కింద స్టాంప్ డ్యూటీని మరియు రిజిస్ట్రేషన్ చట్టం, 1908 సెక్షన్ 78 కింద రిజిస్ట్రేషన్ ఫీజును మినహాయించడానికి చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

8.రెవిన్యూ శాఖ ( రెవిన్యూ %ు% స్టాంప్స్)%ూ.

-ూా%. ఇండస్ట్రియల్ కారిడార్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ - స్పెషల్ పర్పస్ వెహికల్ కు కర్నూలు జిల్లా ఓర్వకల్ మండలం మీదివేముల, ఉప్పలపాడు మరియు ఎన్.కొంతలపాడు గ్రామాల్లోని 2,621.15 ఎకరాల భూమిని ఏపీఐఐసి బదిలీ చేసేందుకు అవసరమైన సేల్ డీడ్ ఎగ్జిక్యూషన్ కు ఇండియన్ స్టాంప్ యాక్ట్, 1899 లోని సెక్షన్ 9(1)(ఎ) కింద స్టాంప్ డ్యూటీని మరియు రిజిస్ట్రేషన్ చట్టం, 1908 సెక్షన్ 78 కింద రిజిస్ట్రేషన్ ఫీజును మినహాయించడానికి చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

9.రెవిన్యూ శాఖ (ల్యాండ్స్)%ూ.

%-జీఓ నెం .84, 24.02.2023 ద్వారా అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూముల క్రమబద్ధీకరణకై ధరఖాస్తుల ధాఖలు సౌకర్యం మరియు 22(ఏ ) కింద నిషేధిత ఆస్తులుగా నోటిఫై చేయబడి భూముల క్రమబద్ధీకరణ కోసం నిబంధనలు %ు% షరతులకు అనుగుణంగా సంబంధిత రుసుము చెల్లించడం ద్వారా మిగిలిన ధరఖాస్తుల స్వీకరణ గడువును తే.31.12.2025 దీ వరకు పొడిగించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

**10.రెవిన్యూ శాఖ (ల్యాండ్స్).**

-"పేదల అందరికీ ఇళ్లు " అనే ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ కింద గ్రామీణ ప్రాంతాల్లో ఏ 3 సెంట్లు మరియు పట్టణ ప్రాంతాల్లో ఏ 2 సెంట్లతో ఇళ్ల పట్టాల పంపిణీకి మార్గదర్శకాలను జారీ చేయడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

ఈ పథకానికి బి.పి.ఎస్. కుటుంబాల వారు అర్హులు మరియు వారు ఇంతకు ముందు ఏ ప్రభుత్వం లోనూ కూడా గృహ నిర్మాణ పథకం క్రింద గృహ నిర్మాణ ఋణాన్ని పొంది ఉండ కూడదు మరియు తప్పని సరిగా ఆధార్ కలిగి ఉండాలి.

మెట్ట ప్రాంతంలో 5 ఎకరాలు మరియు మాగాణి ప్రాంతంలో 2.50 ఎకరాలకు మించి ఉండ కూడదు. గత ప్రభుత్వ హయాంలో నివాస యోగ్యం కాని ప్రాంతాల్లో చాలా మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది

# ఇద్దరు పిల్లలు ఉంటేనే ఎన్నికల్లో పోటీ

-మొదటిపేజీ తరువాయి

అవుతుందని, నీరు, జనాభాను సమతుల్యం చేస్తే అద్భుతాలు సృష్టించవచ్చునని అన్నారు. సంపద సృష్టిస్తామని, ప్రజల ఆదాయం పెంచుతామని చెప్పారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్‌ను గోదావరిలో కలిపిందని, ఇస్రో మరో ఘనత సాధించిందని, అంతరిక్షంలో స్పేస్ డాకింగ్ విజయవంతం చేసిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. టెక్నాలజీ వల్ల కొత్త టెన్షన్‌లు వస్తున్నాయని, కనీసం కుటుంబ సభ్యులుతో కూడా గడపలేక గొడవలు వస్తున్నాయని, ఒకప్పుడు వాటి గురించే తాను కూడా పదే పదే చెప్పానని సీఎం చంద్రబాబు అన్నారు. మన జనాభా సంఖ్య తగ్గిపోతోందని, అందుకే ఇద్దరు పిల్లలు లేకపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి అనర్హత అనే నిబంధన తీసుకువస్తామని చెప్పారు. ఇలాంటి నిర్ణయాలు చేయకపోతే మనం వెనుకబడుతామన్నారు. యూపీ, బీహార్‌తో పోలిస్తే మన దక్షిణాది రాష్ట్రాల్లో పిల్లలు తగ్గిపోతున్నారు.. ఐటీ రంగంలో భార్యా భర్తలు ఉద్యోగులు అయితే... పిల్లలును కనడంపై దృష్టి పెట్టడం లేదన్నారు. ఈ విషయంలో ఇప్పుడు తాను కూడా ఆలోచించే పరిస్థితికి వచ్చానన్నారు. ఉపాధ్యాయులు ఇటువంటి అంశాలను పిల్లల తల్లిదండ్రులుకు వివరించాలని, సమాజంలో పిల్లలు కనే విషయంలో పాజిటివ్‌గా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. మన జనాభాను పెంచుకోవడం ద్వారా 2047లో మన వాళ్లే అన్నిచోట్లా రాణించే వీలు ఉంటుందని, పాపులేషన్ మేనేజ్మెంట్ గురించి అందరూ మాట్లాడాలనిని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఇకపై ఏ పథకం అమలుచేయాలన్నా కుటుంబ పరిమాణాన్ని ప్రామాణికంగా తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇదివరకు జనాభా నియంత్రణకు ప్రోత్సాహకాలు ఇచ్చేవాళ్లమని, ఐదుగురు సభ్యులున్న కుటుంబానికి 25 కిలోల బియ్యం ఇచ్చేవాళ్లమని, అంతకంటే ఎక్కువ సంఖ్య ఉంటే అంతకుమించి ఇచ్చేవాళ్లం కాదని అన్నారు. ఇద్దరి కంటే ఎక్కువమంది పిల్లలుంటే ఎన్నికల్లో పోటీకి అనర్హుల్ని చేస్తూ చట్టం తెచ్చామని, అది అప్పటి పరిస్థితి అని అన్నారు. కానీ ఇప్పుడు జనాభా కావాలని, ఇప్పుడు కనీసం ఇద్దరు పిల్లలుంటేనే పోటీకి అర్హత కల్పిస్తామని అన్నారు. 2026లో రాష్ట్రంలో ఒక జంటకు సగటున 1.51 మంది జన్మిస్తే (టోటల్ ఫెర్టిలిటీ రేట్- టీఎఫ్ఆర్)... 2051 నాటికి అది 1.07కి తగ్గిపోతుందని అంచనాలు చెబుతున్నాయన్నారు. ఇది ప్రమాదకరమని, ఒక జంటకు సగటున 2.1 మంది పిల్లలు జన్మిస్తేనే... జనాభా సక్రమ నిర్వహణ సాధ్యపడుతుందన్నారు.

# తెలంగాణకు అతిమర్యాద

**రాజమండ్రి :** గోదావరి జిల్లాలు అంటే మర్యాదలకు పెట్టింది పేరు. అందులోనూ సంక్రాంతి అల్లుడికి వారు చేసే మర్యాదల గురించి తెలుగు రాష్ట్రాల్లో గొప్పగా చెప్పుకుంటారు. అయితే ఇప్పుడు ఆ సంప్రదాయం శృతి మించుతున్న ఆనవాళ్లు క్లియర్ గా కనిపిస్తున్నాయి. అంతేకాదు ఈ " అతి " మర్యాదల ట్రెండ్ తెలంగాణకు సైతం పాకుతున్నాయి తెలంగాణ అమ్మాయిని చేసుకున్న కాకినాడ అబ్బాయి పండక్కి హైదరాబాద్ వచ్చాడని అత్తింటి వారు 130 రకాల వంటకాలతో భోజనాలు వడ్డించిన వైనం సోషల్ మీడియాలో వైరల్ అయింది. సాధారణంగా ఇలాంటి సంఘటనలు గోదావరి జిల్లాల్లో చూస్తాం. కానీ ఇప్పుడు ఆ ట్రెండ్ తెలంగాణ కూడా పాకింది. సంగారెడ్డి లోనూ ఇలాంటి సంఘటనే చోటుచేసుకుంది. రానున్న రోజుల్లో ఇది మరింత గా పెరిగే ఛాన్స్ లేకపోలేదు యానాం కు చెందిన ఒక వ్యాపారి తన అల్లుడికి 465 రకాల వంటకాలతో భోజనాలు వడ్డించిన సంఘటన కూడా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అన్ని టీవీ ఛానళ్లు, పేపర్లు దీని గురించి రాశాయి.దీన్ని చూసి ఆ కోవలో మరి కొంతమంది రెడీ అవుతున్నారు.అల్లుడికి ఇలాంటి మర్యాదలు చేయడం తప్పా అంటే కొంచెం లోతుగా మాట్లాడుకుంటే కొన్ని విషయాలు తెలిసే ఛాన్స్ ఉంది. నిజానికి ఈ ట్రెండ్ ఒక అయిదారేళ్ళ క్రితం మొదలైంది. సోషల్ మీడియా, యూ ట్యూబ్ ఛానెళ్లు ఊపు అందుకుంటున్న టైంలో యానాం, ధవళేశ్వరం ప్రాంతాల్లో కొత్తఅల్లుడి కి జరిగిన మర్యాదలపై ఎక్కువ ప్రచారం జరిగింది. అక్కడి నుంచి మొదలై ప్రతి ఏడూ ఇది ఒక ట్రెండ్ లా మారింది. ఒకళ్ళని చూసి మరొకళ్ళు వందల వెరైటీలతో అల్లుడికి భోజనాలు వడ్డించడం, ఊరేగింపులు జరిపించడం ఆనవాయితీ అయిపోయింది. దీనివల్ల మార్కెట్లోకి డబ్బు పంపిణీ జరుగడం అనేది ఒక పాజిటివ్ అంశం కావచ్చు.పిండివంటల రూపంలో, స్వీట్ షాపులకు, మేళ తాళాలకు డబ్బు డైరెక్ట్ గా పంపిణీ అవ్వడం వాళ్లకు ఉపయోగపడుతోంది. కానీ ఈ మర్యాదలు చేస్తున్న వారి ఆర్థిక స్థితి ఏంటి అనేది కూడా ముఖ్యం. సంపన్న అత్తమామలు చేసే ఈ అతి మర్యాదల ట్రెండ్ ఇప్పుడు ఎగువ మధ్య తరగతి, మధ్యతరగతి వర్గాలకు కూడా పాకుతోంది. దీనికోసం అప్పులు చేసి మరి అల్లుడి మర్యాదల కోసం, సొసైటీలో ఫాల్స్ ప్రెస్టేజ్ కోసం ఖర్చు పెడుతున్న వాళ్ళు ఎక్కువవుతున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతాం, ఊళ్ళో గొప్పగా చెప్పుకుంటారనే భ్రమలో అప్పుల పాలు అవుతున్న అత్త మామలు లేకపోలేదు. ఇప్పుడు నెమ్మదిగా తెలంగాణకు కూడా ఈ వైఖరి వెళ్ళిపోయింది. రానున్న రోజుల్లో అక్కడ మరింతగా పెరిగే ఛాన్స్ ఉందని పరిస్థితులు గమనిస్తున్న వాళ్ళు అంటున్నారు. అల్లుడు మంచోడు అయితే సరే.. లేకుంటే అతని గొంతెమ్మ కోరికలకు ఇబ్బందులు పడే మధ్యతరగతి అత్తా మామల కథలు చాలానే విన్నాం.ప్రస్తుతానికి సరదాగే ఉన్న ఈ "అతి " మర్యాదల ట్రెండ్ పై మిడిల్ క్లాస్ సరైన దృష్టి పెట్టకపోతే ఇదొక బ్యాడ్ ట్రెడిషనల్ గా మారిపోయే ప్రమాదం లేకపోలేదు. అల్లుడి తో సరదాగా గడిపామా లేదా, అమ్మాయి అల్లుడు ఎంత సంతోషంగా ఉన్నారు అనే దానిపై పెట్టాల్సిన దృష్టి ఈ "అతి " మర్యాదలపై పెట్టడం అంత సరికాదనే మాటలు కూడా వినిపిస్తున్నాయి ఈమధ్య. కాబట్టి మిడిల్ క్లాస్ "అత్తామామలూ ".. జరభద్రం.

**8 అడుగుల విస్తరాకులో భోజనం**

గోదారోళ్లంటే ఏటకారం తర్వాత గుర్తొచ్చేది ఆతిథ్యం. ఏకంగా ఎనిమిది అడుగుల ఒకే విస్తరాకులో సకుటుంబ సపరివారమంతా భోజనం చేశారు. అల్లుళ్ళు, కూతుర్లు, కుమారులు, కోడళ్లు ,మనవళ్ళకి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. గోదారోళ్లు మామూలోళ్లుకాదు. ప్రత్యేకత వారిసొంతం. ఏకంగా ఎనిమిది అడుగుల ఒకే విస్తరాకులో సకుటుంబ సపరివారమంతా భోజనం చేశారు. గోదారోళ్లంటే ఆప్యాయతలు, పలకరింపులు మనకు గుర్తుకొస్తాయి. అంతేకాదు గోదారోళ్లు భోజనం పెట్టి చంపేస్తారని నానుడి ఉంది. మామూలుగానే భారీ స్థాయిలో భోజనాలు పెడతారు. మరి సంక్రాంతి లాంటి పండుగ సమయంలో అయితే, ఇంకా వెనకడుగు వేయరుఅందులో భాగంగానే ఈ సంక్రాంతి పండుగకు కూడా కొత్త అల్లుళ్లకు 400 నుంచి 600 వరకు వెరైటీలతో విందులు ఏర్పాటు చేసి కొన్ని కుటుంబాలు వార్తాల్లోకి ఎక్కారు. మరోవైపు ఒకే భారీ విస్తరాకులో కుటుంబం మొత్తం భోజనం చేసి ప్రత్యేకంగా నిలిచారు. ఎనిమిది అడుగుల ఒకే విస్తరాకులో సకుటుంబ సపరివార సంక్రాంతి పండుగ సందర్భంగా భోజనం చేశారు.సంక్రాంతి పండుగకు ఆంధ్రప్రదేశ్‌కు పెట్టింది పేరు. అందులోనూ గోదావరి జిల్లాల్లో మరింత ప్రత్యేకంగా జరుపుకుంటారు. పందెం కోళ్లు ఒకవైపు, గుండాటలు, పేకాటలు వంటి జూద క్రీడలు మరోవైపు జోరుగా జరుగుతుంటాయి. అదంతా ఒక ఎత్తయితే సంక్రాంతికి మర్యాదలు చేయడంలో ఒక్కొక్కరు ఒక్కో ప్రత్యేకత చాటుతారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

ఉండాలని పవన్ స్పష్టం చేశారు. వారు అప్రమత్తంగా, అత్యుత్తమంగా పని చేయడానికి ఇది ఉపకరిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన.. ఈ అంశాన్ని ప్రస్తావనకు తీసుకువచ్చారు. ఉద్యోగులపై నమోదు అవుతున్న విజిలెన్స్ కేసులు, శాఖాపరమైన విచారణలు, దర్యాప్తులు, చర్యలు ఏళ్ల పాటు పెండింగ్‌లో ఉండిపోవడం ఉద్యోగుల పని తీరుపై ప్రభావం చూపుతుందన్నారు పవన్. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్, అటవీ, పర్యావరణ శాఖల్లో ఉన్న విజిలెన్స్, ఏసీబీ, శాఖాపరమైన కేసుల వివరాలు ఎంత కాలంగా పెండింగ్‌లో ఉన్నాయి, అందుకు గల కారణాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను పవన్ ఆదేశించారు. కొన్ని కేసులు 20 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న విషయం తెలుసుకుని పవన్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దీని కారణంగా అధికారులు, సిబ్బంది, ఉద్యోగ విరమణ తర్వాత కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేదన్నారాయన. విజిలెన్స్ పెండింగ్ కేసులపై నివేదికను మూడు వారాల్లో ఇవ్వాలని ఆదేశించామని పవన్ తెలిపారు. శాఖల్లోని అన్ని విజిలెన్స్, నాన్ విజిలెన్స్ కేసులను సరైన, సక్రమమైన రీతిలో తిరిగి విచారించి వేగంగా వాటిని పరిష్కరించేందుకు శాఖాధిపతులు దృష్టి సారించాలని ఉపముఖ్యమంత్రి ఆదేశించారు.

## ప్లాంట్‌కు ఊపిరి



-మొదటిపేజీ తరువాయి

నాయుడు ట్వీట్ చేశారు.

కాగా.. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విశాఖ ఉక్కుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఢిల్లీకి వెళ్లిన ప్రతీసారీ కూడా ప్రధాని మోదీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఉక్కుశాఖ మంత్రి కుమార స్వామితో సమావేశమై స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ కోసం చర్చలు జరుపుతూనే ఉన్నారు. ఇటీవల ప్రధాన మంత్రిని కలిసినప్పుడు కూడా విశాఖ ఉక్కు పరిశ్రమకు అవసరమైన ఆర్థిక సహాయం కావాలని చంద్రబాబు కోరారు. దీనిపై విభిన్నకోణాల్లో చర్చలు జరిపిన తర్వాత కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ ప్యాకేజీని ఆమోదించింది. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారాం 2023-24లో రూ. 4548.86 కోట్లు, అలాగే 2022-23లో రూ.2858.74 కోట్ల నష్టాన్ని చవిచూసింది. ఈ క్రమంలో వర్కింగ్ క్యాపిటల్ కోసం చేసిన అప్పులు పెరగడంతో ఈ పరిశ్రమకు నష్టాలు వెంటాడాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే స్టీల్ ప్లాంట్‌పైన ప్రత్యేకంగా ఫోకస్ పెట్టడం, సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో కేంద్రం ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్రకటనతో ముందడుగు పడినట్లైంది. ఈ ప్రకటనతో స్టీల్ ఫ్యాక్టరీకి సంబంధించి ప్రైవేటీకరణ అంశం వెనక్కి వెళ్లిందని చెప్పుకోవచ్చు. దీనిపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

**విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉంది: మోదీ**

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ అంటూ జరుగుతున్న ప్రచారానికి తెర దించుతూ కేంద్ర ప్రభుత్వం రూ.11,440 కోట్లతో భారీ ప్యాకేజి ప్రకటించిన సంగతి తెలిసిందే. దాంతో కూటమి నేతలు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నారు. దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి ఏపీ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. నిన్నటి కేంద్ర క్యాబినెట్ సమావేశంలో, విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.10 వేల కోట్లకు పైగా పెట్టుబడిని మద్దతుగా అందించాలని నిర్ణయించామని మోదీ వెల్లడించారు. ఆత్మ నిర్భర భారత్ ను సాధించడంలో ఉక్కు రంగానికి ఉన్న ప్రాముఖ్యతను అర్థం చేసుకుని ఈ చర్య చేపట్టామని వివరించారు. ఈ మేరకు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

## కార్గిల్‌లో పేపర్ ..
## వైజాగ్‌లో పేపర్...

**జేఈఈ పరీక్షా కేంద్రాల కేటాయింపులో గందరగోళం**



జేఈఈ పరీక్షా కేంద్రాల కేటాయింపులో గందరగోళం నెలకొంది. జనవరి 22 నుంచి జరగాల్సిన ఈ పరీక్షలకు సంబంధించి కేటాయించిన ఎగ్జామ్ సెంటర్లను చూసి ఏపీకి చెందిన ఇద్దరు ఇంటర్ విద్యార్థులు బిత్తరపోతున్నారు. దీనికి కారణం జేఈఈ మెయిన్స్ పేపర్ 1 పరీక్షకు లద్దాఖ్‌లోని కార్గిల్‌లో సెంటర్ కేటాయించగా.. పేపర్ 2 పరీక్షకు వైజాగ్‌ను అలాట్ చేశారు. ఈ రెండు సిటీల మధ్య 2800కి పైగా కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఒక్కరోజులో ఇంతదూరం ప్రయాణించి పరీక్ష ఎలా రాస్తామని సదరు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీయే)ను సంప్రదించినప్పటికీ సరైన సమాధానం ఇవ్వడం లేదని వాపోతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణానికి చెందిన ఇంటర్ విద్యార్థులు కే. తేజచరణ్, పి.సాయిలోకేశ్‌లు జేఈఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ పరీక్షకు సంబంధించిన సిటీ ఇంటిమేషన్ స్లిప్పులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీయే) ఇటీవల తమ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది. అయితే అందులో తమ పరీక్షా కేంద్రాలను చూసుకుని తేజచరణ్, సాయి లోకేశ్ ఇద్దరూ అవాక్కయ్యారు. జేఈఈ పేపర్ 1, జేఈఈ పేపర్ 2కు సంబంధించి రెండు వేర్వేరు సెంటర్లు కేటాయించడమే ఇందుకు కారణం. వేర్వేరు పరీక్షా కేంద్రాలను కేటాయిస్తే ఎందుకు అంతలా షాకవ్వడమని అనుకోవచ్చు. అయితే ఆ రెండు సెంటర్ల మధ్య దాదాపు 2800కి పైగా కిలోమీటర్ల దూరం ఉండటం గమనార్హం. జనవరి 29న జరిగే పేపర్ (బీటెక్)కు లద్దాఖ్‌లోని కార్గిల్‌లో పరీక్షా కేంద్రాన్ని కేటాయించారు.ఆ మరుసటి రోజు జనవరి 30న జరిగే పేపర్ 2(బీఆర్క్)కు వైజాగ్‌ను కేటాయించారు. దీంతో షాకైన విద్యార్థులు, తల్లిదండ్రులు ఎన్టీయేను సంప్రదించారు. కానీ వారి నుంచి సరైన స్పందన రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడు ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. ఇలా ఇష్టారీతిలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసిన ఎన్టీయే తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఏపీ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 17)


ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏపీ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులు పొంది, ఆలయ ఆచార పరమైన కార్యక్రమాలలో పాల్గొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు వారికి ప్రత్యేక స్వాగతం పలికి, వేదపండితుల ఆశీర్వచనాలతో దర్శన సౌకర్యాలు కల్పించారు.

# ఎన్‌డీఏ పాలన తీరా....మజాకా....!

## - బాధ్యత లేని యంత్రాంగం - ప్రజలకు తప్పని తిప్పలు

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జనవరి 17)

ప్రజలకు అందుబాటులో ప్రభుత్వం ఉండే విధంగా ఎన్‌డిఏ ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ప్రజలకు అందిస్తున్న సేవలు క్షేత్ర స్థాయిలో బాధ్యత లేని యంత్రాంగంతో అందుబాటు కావడం లేదు. కొండపి నియోజకవర్గం జరుగుమల్లి మండలంలో అలాంటి సంఘటనలు తారసపడతాయి. ప్రకాశం జిల్లాలో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీలు, సమీక్షలు చేస్తున్నా యంత్రాంగం లో ఏమాత్రం భాధ్యత ఉందో జరుగుమల్లి మండలంలో గృహ నిర్మాణ కార్యాలయం చూస్తే అర్థం అవుతుంది. కార్యాలయ పనివేళల్లో గృహనిర్మాణ సంస్థ అధికారులు కార్యాలయ కార్యకలాపాలు ఏవిధంగా నిర్వహిస్తు ప్రజలకు ప్రభుత్వ సేవలు అందిస్తున్నారో జిల్లా కలెక్టర్ పంచాయితీ అర్థం చేసుకోవాల్సి ఉంది. రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గ్రామాల అభివృద్దే ధ్యేయంగా చర్యలు చెపడుతుంటే ఇక్కడ క్షేత్ర స్థాయి లో అధికారులు ఏవిధంగా విధులు నిర్వహిస్తున్నారో చూస్తే ఎన్‌డిఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ఏమేరకు అమలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి క్షేత్ర స్థాయిలో అధికారులు బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.






# జిల్లాను కుష్టువ్యాధి రహితంగా మార్చేలా అవగాహన కల్పించాలి



## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 17)

ప్రకాశం జిల్లాను కుష్టువ్యాధి రహితంగా మార్చేలా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ దిశగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు. శుక్రవారం ప్రకాశం భవనంలో ఆమె అధ్యక్షతన జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. డిఎంహెచ్‌ఓ టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో కుష్టు వ్యాధి పరిస్థితిని వివరించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి కుష్టువ్యాధి నిర్ధారణ కోసం ప్రత్యేక అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గత ఏడాది నవంబరు నెలాఖరు వరకు జిల్లాలో మొత్తం 91 కేసులు ఉన్నట్లు గుర్తించామన్నారు. "జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రమం"లో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించడానికి, ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ నెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆశాతోపాటు మరో పురుష ఫీల్డ్ లెవల్ వర్కర్ (ఎఫ్.ఎల్.డబ్ల్యు.) ప్రతి ఇంటికీ వెళ్లి పరీక్షలు, ప్రచారం చేస్తారని ఆయన తెలిపారు. ఆరోగ్యకార్యకర్తలు ఇంటికి వచ్చినప్పుడు చర్మంపై స్పర్శలేని మచ్చలు, బొడి పెలు, కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేకపోవడం, ముక్కుదిబ్బడ, ముక్కులో నుంచి రక్తం కారడం, అరచేతులు, అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం వంటి లక్షణాలు ఉన్న ప్రజలు పరీక్షచేయించుకోవాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. ఎం.డి.టి. చికిత్సతో వ్యాధి పూర్తిగా నయమవుతుందని అన్నారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ అనుమానిత కేసులను గుర్తిస్తే వెంటనే చికిత్స ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లాను కుష్టువ్యాధి రహితంగా మార్చడానికి సంబంధిత శాఖలు విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు సంబంధిత పోస్టర్ను ఈ సందర్భంగా ఆమె ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కుష్టువ్యాధి నిర్మూలన అధికారి సురేష్ కుమార్, డి.సి. హెచ్.ఎస్. సూరిబాబు, డి.ఈ.ఓ. కిరణ్ కుమార్, డి.పి.ఓ. వెంకట నాయుడు, జడ్పీ సి.ఈ.ఓ. చిరంజీవి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మా నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పిఎం జన్ మన్ పథకాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు గిరిజనుల అభివృద్దే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 17)

గిరిజనుల అభివృద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పిఎం జన్‌మన్) పథకాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, పిఎం జన్ మన్ కార్యక్రమం అమలు పై గృహనిర్మాణం, పంచాయితీరాజ్, ఎపిసిపిడిసిఎల్, వైద్యారోగ్యం, విద్య, గ్రామీణ నీటి సరఫరా, బిఎస్ఎన్ఎల్, స్త్రీశిశు సంక్షేమం తదితర శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించి, కార్యక్రమం అమలులో భాగంగా ఆయా శాఖలు చేపట్టిన ప్రతిపాదనలపై శాఖల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల అభివృద్దే లక్ష్యంతో గిరిజనులు, చెంచులు నివసిస్తున్న హాబిటేషనల్లో సురక్షితమైన గృహాలు, స్వచ్ఛమైన త్రాగునీరు, మెరుగైన ఆరోగ్య సంరక్షణ, విద్య, పోషకాహారం, రహదారి మరియు టెలికమ్యూనికేషన్స్ కనెక్టివిటీ, అలాగే స్థిరమైన జీవనోపాధికి అవకాశాలతో వివిధ శాఖలకు సంబంధించిన 11 ఇండికేటర్స్‌ను కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద నిర్దేశించడం జరిగిందన్నారు. ఆ ఇండికేటర్స్ కింద మంజూరైన పనులను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకొంటూ, గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ఈ పథకం కింద చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేసేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ ను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ సందీప్ కృపాకర్, ఐటిడిఏ పిఓ వెంకట శివ ప్రసాద్, పిడి హౌసింగ్ శ్రీనివాస ప్రసాద్, ఐసిడిఎస్ పిడి హేన సుజన, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, పశు సంవర్థక శాఖ జెడి డాక్టర్ బేబిరాణి, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాస రావు, సీపీడీసీఎల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి బెన్హర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కాకాణి దృష్టిలో అది తప్పే టీడీపీ నాయకులు ధ్వజం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 17)

ఐదేళ్ల తర్వాత రైతుల భాగస్వామ్యంతో కాలువలను మెరుగ్గా తీర్చిదిద్దడం కాకాణి దృష్టిలో తప్పే. వైసీపీ ప్రభుత్వంలో తన లాగా ఒక్క 2023 డిసెంబరులోనే రూ.18.50 కోట్లను ఐదు ప్యాకేజీలుగా విభజించి భోం చేయలేదని కాకాణి గోవర్ధన్ రెడ్డి తెగ బాధపడిపోతున్నాడు. నక్కల కాలువలో పైపైనే కలిబెట్టి రూ.12 కోట్లు తినేయలేదని ఫీల్ అయిపోతున్నాడు. మొత్తంగా ఐదారు ప్యాకేజీల పేరుతో రూ.30 కోట్లు స్వాహా చేయకుండా రైతుల భాగస్వామ్యంతో పనులు చేస్తే ఎట్లా అని రగిలిపోతున్నాడు. తనలా ఏ ఊరిలో ఏ రైతుకు కూడా తెలియకుండా నిధులు స్వాహా చేసేయకుండా అన్నదాతలకు ఉపయోగపడేలా పనులు జరగడంతో జీర్ణించుకోలేకపోతున్నాడు. అది కూడా రూ.10 కోట్లతో 130కి పైగా పనులను( డీసిల్టింగ్, డ్రైన్స్) స్థానిక రైతుల భాగస్వామ్యంతో చేయడంతో తనకలాడిపోతున్నాడు. చేసిన పనులకే మళ్లీ మళ్లీ బిల్లులు చేసుకోవడం లేదని తెగ బాధపడిపోతున్నాడు. అసలు పనులే చేయకుండా తనలా బిల్లులు స్వాహా చేస్తేనే కాకాణి గోవర్ధన్‌రెడ్డికి హ్యాపీ. ప్రజలందరికీ ఉపయోగపడేలా పారదర్శకంగా పనులు చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని తిట్టడానికే గోవర్ధన్‌రెడ్డికి వైసీపీ జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినట్టుంది. నకిలీ మాటలు, కల్తీ స్టేట్మెంట్లు ఇవ్వడానికే కాకాణికి జిల్లా బాధ్యతలు అప్పజెప్పినట్టున్నారు. ఎవరెన్ని మాట్లాడినా ఎన్ని గావు కేకలు పెట్టినా సర్వేపల్లి నియోజకవర్గంలో ఐదేళ్ల తర్వాత ఇరిగేషన్ వ్యవస్థ ఎంతలా బాగుపడిందో ఆయా గ్రామాల ప్రజలకు తెలుసని, ఆయకట్టు రైతులకు తెలుసున్నారని టీడీపీ నాయకులు తెలిపారు.

## పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దు

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 17)

మండలంలో పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించవద్దని హనుమంతునిపాడు ఎస్ఐ మాధవరావు పేర్కొన్నారు. శుక్రవారం హనుమంతునిపాడు మండలం వేములపాడు క్రాస్ రోడ్డు వద్ద ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆటో వెనుక డోర్ తీసి ప్రయాణికులను ఎక్కించవద్దని సూచించారు. ఆటోలలో సౌండ్ బాక్సులు ఏర్పాటు చేయవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.





## ప్రముఖ పారిశ్రామికవేత్త వాక వారి కుమారుడి రిసెప్షన్‌లో పాల్గొన్న ఆకుపాటి

(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 17)

సిఎస్పురం మండలం వెంగళ కుంట గ్రామంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మాజీ ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థి కాపు నాయకులు ఒక సత్యనారాయణ కుమారుడిని రిసెప్షన్ వేడుకలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తో కలసి జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ ,పెద్దలు వెంకటేష్ మిత్రబృందం పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నగర ప్రజలు సహకరించాలి

### ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కె వెంకటేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 17)

ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కె వెంకటేశ్వరరావు రోజు వారి సానిటరీ పర్యవేక్షణలో భాగంగా శు క్రవారం 5వ శానిటేషన్ డివిజిన్ల నందు పర్యటించారు. ఈ సందర్భంగా కమీషనర్ మొదటగా 5వ శానిటేషన్ డివిజన్‌లో పరిధిలో గల కొత్త పట్నం బస్టాండ్ నందు జరుగుతున్న పారిశుద్ద పనులను పరిశీలించి శానిటేషన్ ఇన్స్పెక్టర్‌కి తగు సూచనలు చేసారు. ప్రతిరోజూ తప్పకుండ మొదటగా మెయిన్ రోడ్లను స్వీపెంగ్ చేసిన తరువాత కాలనీలోకి వెళ్లేలా చూడాలి అని 5వ శానిటేషన్ డివిజన్ ఇన్స్పెక్టర్‌కి సూచించారు. ఈ పర్యటనలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కే. వెంకటేశ్వరరావుతో పాటు, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సంబంధిత సచివాలయ శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.కర్నూల్ రోడ్ లో జరుగుతున్నా అభివృద్ధిపనులను పరిశీలించిన కమీషనర్ ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ ఈ రోజు కర్నూల్ రోడ్ లోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర జరుగుతున్నా రోడ్ ఎక్స్టెన్షన్ పనులను నగరపాలక సంస్థ పట్టాన ప్రణాళిక సిబ్బంది ,ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి షాప్ యజమానులు వారి యొక్క అభ్యంతరములను కమీషనర్ గారి దృష్టికి తీసుకురాగా వాటిని పరిశీలించి ఎవరికీ ఇబ్బంది కలుగకుండా పనులు నిర్వహిస్తాము అని వారికీ తెలిపారు. అలానే షాప్ యజమానులు అందరు కూడా ఒంగోలు నగర అభివృద్ధికి నగరపాలక సంస్థ చేస్తున్న పనులకి వారి సహకారం అందించాలి అని కోరారు. ఈ పరిశీలనలో నగర పాలక సంస్థ కమీషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు, డీఈ ఐసయ్య, ఏఈ చాణక్య, ఏసీపీ సుధాకర్‌రావు, టీపీవో బాబురావు, టీపీఎస్ శివ ప్రసాద్, నారాయణరావు, ఇతర నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.




**అన్న కాంటీన్ పరిశీలించిన కమీషనర్ :** ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ శుక్రవారం మధ్యాహ్నం కొత్త కూరగాయల మార్కెట్‌లో గల అన్న కాంటీన్‌ని పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా కాంటీన్ నందు పేద ప్రజలకు భోజన సమయంలో అందచేస్తున్న అన్నం, పప్పు కూర, సాంబారు, పచ్చడి, పెరుగు యొక్క నాణ్యతని పరిశీలించారు. అన్న కాంటీన్‌లో ప్లేట్‌లను శుభ్రపరిచే స్థలాన్ని పరిశీలించి, ప్లేట్లను శుభ్రపరిచేందుకు వేడి నీరు ఉపయోగిస్తున్నారో లేదో పరిశీలించారు. ఆ తరువాత అన్న కాంటీన్‌లో భోజనం కోసం వచ్చిన వారిని అడిగి అక్కడ అందిస్తూనే భోజనం యొక్క నాణ్యత, రుచిని అడిగి తెలుసుకొన్నారు. ఈ పరిశీలనలో కమీషనర్‌తో పాటు శానిటరీ సూపర్‌వైజర్‌లు బాబ్జి, అన్న కాంటీన్ సిబ్బంది పాల్గొన్నారు.





## కరేడు రాంప్ వద్ద పై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 17)

మండలంలోని కరేడు రాంప్ వద్ద పై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుమారు 11 వేల ఓట్లు కలిగిన మేజర్ పంచాయతీ అయినా కరేడు గ్రామానికి ఫ్లైఓవర్ బ్రిడ్జిని ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. నిత్యం రద్దీగా ప్రతిరోజు వందల వాహనాలు సింగరాయకొండ నుండి కరేడు, కరేడు నుంచి సింగరాయకొండ వేల మంది ప్రయాణం చేస్తుంటారు. అలాంటి గ్రామానికి పై ఓవర్ నిర్మించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు చర్యలను శ్రీనివాసులు తీవ్రంగా విమర్శించారు. ప్రజల ప్రాణాలు పోతే గాని ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టారా అని ప్రశ్నించారు. చిన్నచిన్న గ్రామాలకు సైతం ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించి మేజర్ పంచాయతీ అయినా కరేడు ర్యాంపు వద్ద పై ఓవర్ బ్రిడ్జి ఎందుకు నిర్మించలేదని, దానికి కారణాలు ఏమిటని పిటిపి ఫ్యాక్టరీ వారి స్థలం పోతుందని , కావాలనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టలేదని శ్రీనివాసులు ధ్వజమెత్తారు త్వరలో బ్రిడ్జి నిర్మాణంకు ఉద్యమం చేపట్టబోతున్నామని శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## రైతుల పంట నమోదు, ఈ కేవైసీ చేయించుకోవాలి

ఏఓ వెంకటేష్





(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, జనవరి 17)

మండలంలోని కెల్లంపల్లి, అగ్రహారం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ రైతులు రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలన్నీ పంట నమోదు చేయించుకోవాలని రైతులకి తెలియజేశారు. ఈ పంట నమోదు వలన రైతులకు పంట నష్ట పరిహారం చెల్లింపులు, పంట ఉత్పత్తుల కొనుగోలు, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన, సున్నా వడ్డీ తదితర పథకాలు అందుతాయని తెలియజేశారు. అదేవిధంగా పంట నమోదు చేసిన ప్రతి రైతు ఈ కేవైసీ చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శర్మ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి పై దామచర్ల సమీక్ష



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 17)

తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి ఏర్పాట్లు పై ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ శు క్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నిర్వహించుకోవాలని అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా కార్యక్రమం నిర్యహించాలని సూచించారు. పార్టీ కార్యాలయం నందు జరుగుతున్న ఏర్పాట్లు పై పరిశీలించడం జరిగింది. రక్తదాన శిబిరం, అన్నదానం కార్యక్రమం విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలి అన్ని కమిటీ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వర్ధంతి కమిటీ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రీ సర్వేకు జేసీ సూచనలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 17)**

జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ శుక్రవారం రీ సర్వే పై మండలానికి ఒక గ్రామం చొప్పున రీ సర్వే చేయుటకు పలు సూచనలు చేశారు. సంబంధిత గ్రామ సర్వేలు గ్రామ రెవెన్యూ అధికారి గ్రామ రెవెన్యూ సహాయకుడు సర్వే జరిగిన గ్రామానికి చెందిన గ్రామశ లోపల నివాసముండే రైతులకు గ్రామ వెలుపల నివాసము అనగా పక్క గ్రామములు జిల్లాలు, రాష్ట్ర విదేశాలలో ఉండే ల్యాండ్ హోల్డర్స్ అందరికీ నోటీసులు ఫిజికల్‌గా వాట్సాప్ ప్రొఫైల్ ఇచ్చి రసీదు పొందాలన్నారు. ఈ సర్వే గ్రామములో విస్తీర్ణమును బట్టి నాలుగు ఐదు టీములు ఏర్పాటు చేసి ఒక్కొక్క టీం నందు ఇద్దరు గ్రామ సర్వేలు ఒక గ్రామ రెవెన్యూ అధికారి ఒక గ్రామ రెవెన్యూ సహాయకుడు ఉంటారు. ఒక టీము పూర్తిస్థాయిలో గ్రామ రైతులకు పబ్లిసిటీ ఇచ్చి రీసర్వ్ వలన కలిగే ప్రయోజనాలు ప్రజలు రైతులకు టామ్ టామ్ ద్వారా గ్రామ బహిరంగ ప్రదేశాలలో ఫ్లెక్సీలు పెట్టుట ద్వారా తెలియపరుస్తారు . ఎందుకుగాను గ్రామ అవగాహన సభలు రీ సర్వే ర్యాలీలు నిర్వహించాలి . ప్రతి ఒక్క ప్రైవేటు భూముల సర్వే ఉమ్మడి ల్యాండ్ పార్సిల్ మ్యాప్‌గా కాకుండా ప్రతి ఒక్క రైతుకు ఒక ఎల్పిఎం వచ్చేలా రోవర్ ద్వారా సర్వే చేయాలి. ప్రతి సర్వే ఫీల్డ్ సర్వేనకు రైతులు కచ్చితంగా హాజరు అయ్యేలాగా చూడవలెను ప్రజలలో రీసర్వేపై అవగాహన కొరకు రీసర్వే ర్యాలీకి ముందు



ఒక గ్రామసభ ప్రైవేటు భూముల సర్వేకు ముందు ఒక గ్రామసభ ఫైనల్ రికార్డులు పూర్తి చేసే ముందు ఒక గ్రామ సభ పెట్టాలి అందువలన ఏమైనా ఇబ్బందులు సవరణలు చనిపోయిన వారి పేరులు తొలగింపు కొటేషన్ వంటి వంటివి నిర్వహించుటకు ఇలాంటి తప్పులు లేకుండా రైతులందరికీ మంచి జరిగే విధంగా రీ సర్వే జరపాలని జాయింట్ కలెక్టర్ వారు తెలిపినారు ప్రతి గ్రామ సభకు విఎస్ విఆర్ఓ వీఆర్ఏ ఆర్ఎస్ డ్యూటీ తో పాటు సంబంధిత మండల తహసీల్దార్ మండల సర్వేలు సబ్ కలెక్టర్ ఆర్డిఓ వారు హాజరవుతారు. రైతులు ప్రజలకు జాయింట్ ఎల్పిజి వల్లే కలిగే అనర్ధాలు ఇబ్బందులు సంబంధిత సబ్ కలెక్టర్ ఆర్డిఓ వారు గ్రామసభల నందు వివరిస్తారు . ప్రతి రైతు రికార్డు భూమి మీద అనుభవం ఉండే రికార్డు ఒకే విధముగా ఉండేలాగున ఈ సర్వే ఒక రైతులకు ఉపయోగపడే విధంగా రెవిన్యూ వీఆర్ఓ తాసిల్దారు పర్యవేక్షణలో వెబ్లాండ్లు ఎఫ్బి ఓఎల్ఆర్ పూర్తి చేయడం అప్డేషన్ చేయడం జరగవలెను . సర్వే జరిగే భూములందు రిసర్వే పర్యవేక్షణ సంబంధిత తాసిల్దారు ,డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ఆర్డిఓ, సబ్ కలెక్టర్ తప్పనిసరిగా చెక్‌చేయాలన్నారు. మొబైల్ మెజిస్ట్రేట్ అయిన రీసర్వ్ డిప్యూటీ తాసిల్దారు ఫ్రీ సర్వ సమస్యలు వచ్చిన వాటికి పరిష్కరించేందుకు హాజరై అందరి రైతులు ప్రజల సహాయ, సహకారాలతో రీసర్వే పూర్తి చేసి ప్రజలకు విలువైన శాశ్వతమైన రెవెన్యూ సర్వే రికార్డులు అందించుటకు గాను ప్రతి ఒక్కరూ కృషి చేసి రీసర్వే విజయవంతం చేయవలెనని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం నందు జిల్లా సర్వే అధికారులు కేష్ గౌష్ బాషా, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అన్ని డివిజన్లో డిప్యూటీ ఇన్స్పెక్టర్లు ,ఆర్ఎస్ డీపీలు, మండల సర్వేలు, గ్రామ సర్వేలు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చే పథకాలకైనా ఈ పంటలో నమోదై ఉండాలి

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 17)**



మండలంలో మండల వ్యవసాయ అధికారిణి కె.బుజ్జిబాయి ఆధ్వర్యంలో దేవరాజుగట్టు, గొబ్బూరు రైతు సేవా కేంద్రం, రైతు పొలాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంది, వరిగ పంటను సందర్శించారు. వరిగాలు శనగ పచ్చ పురుగు: ఇది వారిగలు పంటని కంకి దశలో ఆశించి పూత, గింజలను తిని నష్టపరుస్తుంది. నివారణకు పురుగు ఆశించినప్పుడు కంకులను దులిపి లేదా చేతితో ఏరివేసి నాశనం చేయాలి. అవసరాన్ని బట్టి 15 రోజుల వ్యవధిలో క్వినాల్ఫాస్ 25% ఇసి 2 మి.లీ. లీటరు నీటికి కలిపి రెండు సార్లు పిచికారి చేసుకోవాలి. వారిగలు, కొర్ర వంటలను చెదలు ఎక్కువగా ఆశించి నష్టపరుస్తాయి. తేలిక నేలల్లో, వర్షాభావ పరిస్థితుల్లో ఈ పంటను పండించినప్పుడు చెదలు ఎక్కువ నష్టం కలుగజేస్తాయి. వీటి నివారణకు వంటల చుట్టూ అక్కడక్కడ ఎత్తుగా కనిపించే పుట్టను నాశనం చేయాలి. ఆ పుట్టలపై భాగంలో రంధ్రం చేసి లీటరు నీటికి 5 మి.లీ.క్లోరిపైరిఫాస్ 50 ఇ. లీటరు నీటికి, కలిపిన మందును కలిపి ఒక్కొక్క పుట్టలో 10-12 లీటర్ల మందు ద్రావణం పోయడం ద్వారా చెదలను నివారించవచ్చు.కంది ప్రస్తుతం పూత మరియు కాయ దశలో ఉంది. కందిలో గింజ పరిమాణం పెరగడానికి 13-0-45 ను వేసుకోవాలని సూచించారు. అలాగే ప్రస్తుత దశలో మారుకా మచ్చల పురుగు ఉధృత ఎక్కువ ఉందని గుర్తించారు. ఈ పురుగు నివారణకు తొలి దశలో క్లోరి పైరఫాస్ 2.5 ఎంఎల్ తర్వాత దశలో నోవల్యూరాన్ ఒక మిల్లీలీటర్ ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు స్పైనోసాడ్ 0.3 ఎంఎల్, లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని సూచించారు. అదేవిధంగా అక్కడున్న గ్రామ వ్యవసాయ సహాయలుకులకి ప్రతి ఒక రైతుకి ఈ పంట కచ్చితంగా నమోదు చేయాలని చెప్పారు. ఈ పంట నమోదు చేసుకోవడానికి రైతులు కచ్చితంగా తమ పంట పాస్ బుక్కు, ఆధార్ కార్డు, బ్యాంక్ డాక్యుమెంట్స్, కౌలు రైతులు అయితే కవులు కార్డు, తీసుకొని రావాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్క రైతు ఈ పంటను నమోదు చేసుకోవాలని గ్రామంలో దండోరి వేపించి చెప్పారు. ఈ పంట అనేది ప్రతి ఒక్క రైతు పొలంలోకి వెళ్లి రైతు ఫోటో దిగి ఆన్లైన్లో చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే ఏ పథకాల్లకైనా ఈ పంట లో నమోదయి ఉండాలని చెప్పారు. అదేవిధంగా జాతీయ డిజిటల్ అగ్రికల్చర్ మిషన్- అగ్రి స్టాక్ ప్రాజెక్ట్ పేరిట ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రారంభం ఇచ్చారు ఇది రిజిస్ట్రేషన్ వలన యూనిక్ కోడితో రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి సబ్సిడీలు, రుణాలు, పంటల బీమా వంటి పథకాలను ఈ కోర్టుతో అనుసంధానం చేస్తారు. ఫామర్ రిజిస్ట్రేషన్ యూనిఫైడ్ ల్యాండ్ ఏపీఐ, ఆధార్ బేసిడ్ అతంటికేషన్, పిఎం కిసాన్ వంటి డిజిటల్ అగ్రికల్చర్ అనుసంధానం చేస్తారు. కౌలు రైతులతో పాటు భూమిలేని కూలీలకు సైతం ఆధార్ నంబర్లు ఆధారంగా రిజిస్టర్లో పేర్లు నమోదు చేసుకోవచ్చు. ఈ ఐడి లను ఉపయోగించి కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా బ్యాంకు లింక్‌తో కూడిన ఆర్థిక సేవలు పొందవచ్చు. పంటలనుకు కనీస మద్దతు ధర పొందేందుకు కూడా ఈ ఐడి ఉపయోగిస్తారు. ఈ ఐడీ సాయంతో దేశంలో ఎక్కడ ఉంచేనైనా రైతులు రుణాలు అర్హత, రుణ బకాయిలు, ప్రభుత్వ పథకాలు జమ వంటి వివరాలను క్షణాల్లో తెలుసుకోవచ్చు. ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ దగ్గరలో ఉన్న రైతు సేవ కేంద్రాల ద్వారా చేస్తారు. రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ ప్రారంభమవుతుంది. ఈ రిజిస్ట్రేషన్ కోసం రైతు సేవ కేంద్ర సిబ్బంది రిప్లై డేటా ఆధారంగా రైతుల వివరాలను ఫార్మర్ రిజిస్టర్‌లో నమోదు చేసి యుసిలు కేటాయిస్తారు. వాటిని తహసీల్దార్ అప్రూవల్ చేస్తారు. రైతులు లేవా నేత్తే అభ్యంతరాలను మండల వ్యవసాయ శాఖ అధికారులు పరిష్కరిస్తారు. జిల్లా, మండలాలు, గ్రామాల వారీగా రైతులు రిజిస్ట్రేషన్‌ని చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి కె బుజ్జి బాయి, రైతులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 17)**

తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి గురువారం తిరుమలకు విచ్చేశారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ పండితులు ఆశీర్వచనాలు అందజేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# వలస కూలీలకు అవగాహన కల్పించిన ఎస్ఐ అనిల్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 17)**

మండలంలోని దేవరాజుగట్టు నుండి దోర్నాల వెళ్ళే రహదారిపై పరిమితికి మించి ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలకు ఎస్ఐ అనిల్ కుమార్ ప్రయాణ భద్రత పై శుక్రవారం అవగాహన కల్పించారు. ఒక ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులు ప్రయాణిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, బతుకుదెరువు కోసం వెళ్లే కూలీలు జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు చమటోర్చి పనిచేస్తే వచ్చే కూలి కంటే ప్రమాదం జరిగాక వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.కాదు కూడదని ఎవరైనా పరిమితికి మించి ఆటోలలో కూలీలను తీసుకెళ్తే చట్టపరమైన చర్యలు తీసుకోవలసి వస్తుందని ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. దయచేసి కూలీ కోసం వెళ్లే ప్రయాణికులు జాగ్రత్తలు పాటిస్తూ జీవితాన్ని గడపాలని కోరారు. అదేవిధంగా దేవరాజు గట్టు కొండ ప్రక్కన మూల మలుపులో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే ప్రాంతంగా గుర్తించిన సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను జెసిబిల సహాయంతో దగ్గరుండి తొలగించారు. ఈ అవగాహనలో పెద్దారవీడు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జిగా నందికొండ నర్సింగ్‌రావు నియామకం



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 17)**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులుగా నలుగురి పేర్లను సుప్రీంకోర్ట్ కొలిజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. .సిటీ సివిల్ స్మాల్ కాజెస్ కోర్ట్ చీఫ్ జడ్జి నందికొండ నర్సింగ్‌రావును తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ న్యాయమూర్తిగా సుప్రీంకోర్టు ఈ నెల 11 న సిఫారసు చేసింది. కొన్నే సంపత్, బార్లపాటి జయరాం, లోగిడి జయన్న, కోట్ల శ్రీనివాస్, కుమార స్వామి, అరవింద్, నర్సింగ్ రావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దేవలూటి శంకర్ త్వరలో నర్సింగ్ రావును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# బిఎస్ఎన్ఎల్ అధికారులతో ఎంపీ గురుమూర్తి సమావేశం




**(షణ్ముఖ వెలుగు, తిరుపతి, జనవరి 17)**

తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తిరుపతిలోని ఆయన కార్యాలయంలో బిఎస్ఎన్ఎల్ అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కొత్త రహదారుల నిర్మాణం, విస్తరించే సమయంలో టెలికం కేబుల్స్ తెగిపోవడం తద్వారా బిఎస్ఎన్ఎల్ వారు ఎదుర్కొంటున్న సమస్యలు తద్వారా బిఎస్ఎన్ఎల్ సంస్థకు జరుగుతున్న నష్టం వంటి విషయాలను ఎంపీకి వివరించారు. ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి వారికి తెలియజేసారు. బిఎస్ఎన్ఎల్ సిబ్బందికి క్రింది స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అండగా నిలవాలని తిరుపతి ఎస్పీకి చరవాణి ద్వారా తెలియజేసారు. అలాగే తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని బిఎస్ఎన్ఎల్ సెల్ ఫోన్ టవర్ల నిర్మాణం, నెట్వర్క్ సమస్యల గూర్చి ఎంపీ గురుమూర్తి వారిని అడిగి తెలుసుకొన్నారు. గత రివ్యూ మీటింగ్ లో చర్చించిన నాగలాపురం మండలం నందనం గ్రామానికి సంబందించిన టవర్ పనులు, పూడిరాయదొరువు, ఇరకం గ్రామాలకి సంబందించిన టవర్ల నిర్మాణం పనుల గూర్చి ఎంపీ అధికారులను అడుగగా నందనం టవర్ నిర్మాణము పూర్తయి వినియోగంలోకి వచ్చిందని పూడిరాయదొరువు, ఇరకం టవర్ల నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు రావలసి ఉందని బిఎస్ఎన్ఎల్ అధికారులు ఎంపీకి వివరించారు. అలాగే నియోజకవర్గ పరిధిలో నెట్ వర్క్ సమస్యలు ఉండే ప్రాంతాలను గుర్తించి కొత్త టవర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వారిని కోరారు. పెండింగ్ లో ఉన్న టవర్ల నిర్మాణాలని త్వరితగతిన పూర్తి చేయాలనీ వారిని ఆదేశించారు.

# మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం

## రెండు ఎకరాల భూమిని కేటాయించి, ప్రభుత్వం ఆదుకోవాలి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా బాల నాగయ్య డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, జనవరి 17)**

గురువారం తెల్లవారుజామున బేస్తవారిపేట మండలం కలగోట్ల గ్రామం దగ్గర జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందినటువంటి మల్లాపురం శ్రీను, మొండెం కాశయ్యలు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. వారి మృతదేయాల శుక్రవారం భూపతి పల్లి గ్రామంలో సందర్శించడం జరిగింది. రోజు కుటుంబాలను పోషించే అందుకోసం బేస్తవారిపేట మండలానికి కూలి పని కోసం వెళ్లే సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. వారు చనిపోవడం వలన వారి కుటుంబాలు వీధిన పడ్డాయి. ప్రభుత్వం జోక్యం చేసుకొని, వ్యవసాయ కూలీలకు ప్రత్యేకంగా వారి కుటుంబాలను ఆదుకోవాలని, చనిపోయిన రెండు కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేసి, రెండు ఎకరాల చొప్పున భూమిని కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది. వారితోపాటు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న మల్లాపురం సుబ్బయ్య, మల్లాపురం బాలయ్య, మొండెం నాగేశ్వరరావు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసు విచారించిన ఎస్బి డీఎస్పీ ముద్దాయి ఆరికట్ల సుమతిని అరెస్టు చేయాలి

## మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకుమాను రవి డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 17)

దళిత మహిళలను అవమానించి కులం పేరుతో దూషించి బెదిరింపులు గురిచేసిన ఆరికట్ల సుమతి తెలుగుదేశం పార్టీ నాయకురాలు మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకమాను రవి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మంగమూరు రోడ్డు లోని పెరల్స్డ్రెస్సెస్ అండ్ బ్యూటీ పార్లర్ యజమానురాలు మరియు తెలుగుదేశం నాయకురాలు ఆరికట్ల సుమతిపై ఒంగోలు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసు విచారణ జరిగింది. 313/2024 స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి నీలా సురేష్ బాబు శుక్రవారం సాయంత్రం ఈ కేసును విచారణ నిర్వహించారు. గత నెల 26వ తేదీన మంగమూరు రోడ్ లోని గాయత్రి మందిరం వద్ద పెరల్స్ బ్యూటీ పార్లర్లో చేసే దళిత మహిళల అయినా మట్టిగుంట శ్రీ కన్య కొట్టు కౌసల్య ను దళిత యువతులను బ్యూటీ పార్లర్ యజమాని, తెలుగుదేశం నాయకురాలు అయిన ఆరికట్ల సుమతి కులం పేరుతో దూషించి అవమానించి బెదిరింపులు గురి చేశారు. బ్యూటీ పార్లర్ లో విధులు నిర్వహిస్తున్నటువంటి దళిత యువతులకు జీతం, బోనస్ ఒక్కొక్కరికి 15000 ఇవ్వకుండా ఎగ్గొట్టారు. జీతం ఎందుకు ఇవ్వట్లేదు అని అడిగినందుకు ఉంగరం దొంగలించారని అపనింద వేశారు. తనకు ఎస్పీ తెలుసని, ఎమ్మెల్యేలు తెలుసని బాధితులైన దళిత యువతులను బెదిరించి ప్రభుత్వం మాదేనని, తననేమీ చేయలేరని, మీ మీదే కేసులు పెట్టి జైలుకు పంపిస్తానని బాధితులను బెదిరించారు. కులం తక్కువ వారిని పనిలో పెట్టుకోవడమే కాక బోనస్ కూడా ఇవ్వనని నానా దుర్భాషలాడినారు. అంతట బాధిత మహిళలు ఒంగోలు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా క్రైమ్ నెంబర్ 313/2024 ఎస్సీ, ఎస్టీ కేసుగా తెలుగుదేశం పార్టీ నాయకురాలు అరికట్ల సమితి పై కేసు నమోదు అయింది. అంతట అధికార పార్టీ అండతో ఎస్సీ, ఎస్టీ కేసులో ముద్దాయిన ఆరికట్ల సుమతి మంగమూరు రోడ్ లోని తన ఇంటి దగ్గర వెళ్ళడంతో పాటు బెదిరిస్తూ మెసేజ్లు పెట్టారని ఎస్సీ, ఎస్టీ కేసు ఫిర్యాదుదారులైన మట్టిగుంట శ్రీ కన్య ఆమె భర్త శ్రీహరి మరికొందరి పై తాలూకా పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. ఎస్సీ మహిళల పై కౌంటర్ కేసు ప్రైమ్ నెంబర్ 721/2024 నమోదు చేశారు. ఈ ఎస్సీ, ఎస్టీ కేసులో ముద్దాయి అయిన ఆరికట్ల సుమతిని అరెస్టు చేయాలని సుమతి పెట్టిన కౌంటర్ కేసుని ఎత్తివేయాలని ఈ రెండు కేసుల విచారణ అధికారి నీల సురేష్ బాబును డిమాండ్ చేశారు. ఈ విచారణలో ఒకటో పట్టణ సీఐ నాగరాజు, సబ్ ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నేత నీలం నాగేంద్రరావు, కసుకుర్తి ఆమెన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు ఎంఆర్పి రేట్లకు మాత్రమే విక్రయించాలి

## – నెల్లూరు భూసార పరీక్ష సహాయ వ్యవసాయ సంచాలకులు కె కన్నయ్య

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 17)

కందుకూరు టౌన్ పరిధిలోని అన్ని ప్రైవేటు ఎరువులు, షాపులను మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో నెల్లూరు భూసార పరీక్ష సహాయ వ్యవసాయ సంచాలకులు కె.కన్నయ్య కందుకూరు పట్టణంలోని ప్రైవేట్ ఎరువుల షాపులను ఆకస్మిక తనిఖీ చేసారు. వారి దగ్గర నిల్వ ఉన్న యూరియా, డి ఎ పి ఇతర ఎరువులు ఈ పాస్ మిషన్లోని స్టాక్ , గోడౌన్ లోని స్టాక్ను పరిశీలించి,రైతులకు బిల్లులు సక్రమంగా ఇస్తున్నారా లేదా అని పరిశీలించి, తనిఖీ చేశారు..ప్రవేటు డీలర్లు అందరూ షాపుల ముందు డీలర్ షాపు పేరు, లైసెన్సు నంబర్, అడ్రస్ బోర్డు చూపించాలని,తప్పనిసరిగా మీ లైసెన్సులో ఎరువులను సరఫరా చేసే కంపెనీల ఉత్పత్తులను ఫారం ఓ ద్వారా పొందుపరచుకోవాలని ,ఎరువులు ఎం ఆర్ పి రేట్లకు మాత్రమే విక్రయించాలని,రైతుకు రశీదు ఇవ్వాలని, నోటీసు బోర్డు లో అమ్మకపు రెట్లు, నిల్వ చూపించాలని , బిల్ బుక్ లో రైతు సంతకం, డీలర్లు సంతకం వుండాలని, పాస్ పుస్తకంలో రైతు విస్తీర్ణం బట్టి, బయోమెట్రిక్ ఆధారంగా వేలిముద్ర వేసుకొని ఎరువులను పంపిణీ చేయాలని తెలియజేసారు, లేనిచో అట్టి వారిపై ఎరువుల చట్టం 1985 ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఎలక్ట్రానిక్ మిషన్ ద్వారా నిల్వ ఉన్న ఎరువులు, భౌతికంగా నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించారు. అలాగే పురుగు మందుల డీలర్లు లైసెన్సు ,కంపెనీ ఉత్పత్తి చేసే పి సి ఫారంలను పరిశీలించారు.రైతులు పైన తెలియజేసిన వివరాల ప్రకారం రైతులు గమనించి వ్రాత పూర్వకంగా మీ మండల వ్యవసాయాధికారికి ఫిర్యాదు చేసి,తగు సూచనలు, సలహాలు పొందవచ్చని తెలియజేసారు.







## మన ఎమ్మార్పీఎస్ పార్టీ ముగ్గుల పోటీల్లో ముఖ్యఅతిథిగా

# జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 17)

మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో కొత్తూరు, అరుంధతి వాడలో సంక్రాంతి సందర్భంగా ముగ్గులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, అందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా కన్సలేషన్ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా కిషోర్ గురుకుల మాట్లాడుతూ మన ఎమ్మార్పీఎస్ శ్రీనివాసులు కలెక్టరేట్లో ఒకసారి కలుసుకున్నపుడు మీరు మా మనుషులు అని చెప్పడం సంతోషాన్ని ఇచ్చింది. పుట్టుక తో ఎవరు కూడా పర్టికులర్గా ఫలానా కులం లోనో,మతాల్లో కోరి పుట్టలేమన్నారు. ఇతర కులమతాలను గౌరవిస్తూ కలిసి పనిచేస్తూ పేదవారికి జీవనప్రమాణం మెరుగు పరచడంలో అందరం సహకరిస్తాం. ఈ అరుంధతి వాడలో పేదవాళ్ళందరికీ ఇల్లు మా తరపున ఏర్పాటు చేశాం...రోడ్లు వేయడంలో కరెంటు,నీళ్ల ఇటువంటి అన్నిట్లో కూడా మా ప్రమేయం ఉందని శ్రీనివాసులు సంతోషంగా చెప్తుంటే లేమి శబ్దాన్ని నిర్మూలించడానికి పేదలకు ఏదైనా చేయాలని సంకల్పాన్ని అందరం కలిసికట్టుగా రాబోయే రోజుల్లో ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ ప్రాంతంలో సంక్రాంతి వేడుకల్లో భాగంగా బంగారు వెండి బహుమతులు ఇచ్చి ప్రోత్సహించిన శ్రీనివాసులు ఇక్కడ ఆహ్వానించడం సంతోషకరమన్నారు. ఎదుటివారి మోములో చిరునవ్వు కోసం... పేదవారికి ఏదైనా చేయాలని తపన పవన్ కళ్యాణ్కి ఇంతమంది పేదల కోసం శ్రమిస్తున్న శ్రీనివాసులు జనసేన పార్టీ తో నడవాలని.. రానున్న రోజుల్లో ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వారితో మన ఎంఆర్పీఎస్ అధ్యక్షులు పల్లాల శ్రీనివాసులు, కుమార్, రాజాగాలి, మోష, గురుబ్రహ్మం, ఎస్కే కరిముల్లా, చంద్రమౌళి, పల్లాల మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





# నేలపట్టు పక్షుల కేంద్రాన్ని సందర్శించి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్





(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, జనవరి 17)

ఈ నెల 18, 19, 20 తేదీలలో జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 నేపథ్యంలో దొరవారిసత్రం మండలం, నేలపట్టు పక్షుల కేంద్రాన్ని సందర్శించి, సందర్శకుల కొరకు ఏర్పాట్లను తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, సూళ్లూరుపేట ఆర్ డి ఓ కిరణ్మయిలతో కలిసి స్వయంగా పర్యాటక ప్రదేశాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేలపట్టు పక్షుల కేంద్రంను సందర్శించు పర్యాటకులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా భద్రత ఏర్పాట్లు, మౌలిక వసతులు పక్కాగా ఉండాలని అధికారులకు సూచించారు. పర్యాటక ప్రాంతంలో పర్యటిస్తున్న సందర్శకులను ఆప్యాయంగా పలకరిస్తూ నేలపట్టు పక్షులకేంద్రంలోని పర్యటన ఏర్పాట్లు గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. స్థానికులు పలు సమస్యలు తెలుపగా పరిష్కరించే దిశగా అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు, దొరవారిసత్రం ఎస్ఐ అజయ్ కుమార్, ఎఫ్ఆర్ఓ సౌజన్య, జిల్లా పర్యాటకశాఖ అధికారి జనార్ధన్రెడ్డి, డిపిఓ సుశీలాదేవి, తాసిల్దార్ శైలా కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగొండ అఖిల గాండ్ల అన్న సత్ర సమావేశం



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జనవరి 17)

మండలంలోని శ్రీ వెలుగొండ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో గల గాండ్ల సంక్షేమ అన్న సత్ర సమావేశం ఈనెల 19 అనగా ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. కావున ప్రకాశం జిల్లాలోని గాండ్ల సామాజిక వర్గ ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు తంగేళ్ల నాగభూషణం, ప్రకాశం జిల్లా గాండ్ల సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బచ్చల శివప్రసాద్, వరికుంట్ల వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు చిట్టెంశెట్టి వెంకట సుబ్బారావు, భీమవరపు పిచ్చయ్య హాజరవుతున్నారన్నారు. సమావేశం అనంతరం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 17)

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా తెలుగు జాతికి వారి సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించే కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు. ఎన్టీఆర్ సేవాస్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రతి నాయకుడు కార్యకర్త తమ ప్రాంతాల్లో, మండలాల్లో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలి. వైద్య, రక్తదాన శిబిరాలతో పాటు పేదలకు కార్మికులకు వస్త్రాలు పంపిణీ, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ, వంటి అనేక సేవా కార్యక్రమాల్లో టిడిపి శ్రేణులు పాల్గొని జనహృదయాలని గెలుచుకోవాలని కోరుతున్నా, నందమూరి తారక రామారావు చూపిన సేవా మార్గంలో తెలుగు జాతి గౌరవాన్ని, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్ళి మనమంతా కలిసి నడుద్దాం. జన హృదయాల్లో నిలిచేలా పని చేద్దామని రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.

# పద్ధతి మార్చుకోండి లేకపోతే చర్యలు

## ప్యాజింజర్ ఆటో వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ఐ నరసింహారావు



**(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 17)**

జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు కంభం పట్టణంలో పరిమితికి మించి అత్యాశతో ప్రయాణికులను ఎక్కించుకొని మమ్మల్ని అడిగేవాడు లేడు అనే విధంగా ప్రవర్తిస్తున్న ఆటో వాహనదారులకు కంభం ఎస్ఐ నరసింహారావు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎన్నోసార్లు నచ్చజెప్పినా మీ పద్ధతి మారడం లేదని ఇకపై ఉపేక్షించేది లేదని కేవలం మీ అత్యాశతో ఇంతమందిని ఆటోలో ఎక్కించుకొని ప్రయాణిస్తే ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు భాద్యత వహిస్తారని ఇకపై మీ ధోరణి ఇలాగే ఉంటే కేసులు నమోదు చేస్తామని ఆటో వాహనదారులను హెచ్చరించారు. అలాగే ప్రయాణికులతో మీరు కేవలం ఒకరోజు కూలీ కోసం ఇంతమంది ప్రయాణిస్తే అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే మీ పరిస్థితి ఏమిటని మీరు క్షేమంగా వస్తారని ఇంట్లో మీ పిల్లలు ఎదురుచూస్తూ ఉంటారని మీరు క్షేమంగా ఇంటికి వెళితేనే మీ కుటుంబాన్ని పోషించుకోగలుగుతారని ప్రయాణికులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంప్

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 17)**

శనివారం తెలుగు సినీ పరిశ్రమలో వెలుగు వెలిగిన కథానాయకుడు, రాజకీయాలకు సరికొత్త అర్థం చెప్పిన మహానాయకుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా వారి స్మృతికి నివాళులు అర్పించారు. యర్రగొండపాలెంలో ఉదయం 9 గంటలకు ఎన్టీఆర్ సెంటర్ నందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరుగుతుంది. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంప్ రక్తదాన కార్యక్రమం ఉంటుందన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ఎన్టీఆర్‌కు గౌరవ నివాళులర్పిద్దాం... కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు.

# హుండీల చోరీ కేసులో 14 రోజుల రిమాండ్



**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 17)**

ఈ నెల 9న పామూరు తీర్పు వీధిలోని శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో, విరాట్ నగర్‌లోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి గుడి దేవస్థానంలో గల హుండీలు పగలగొట్టి అందులో భక్తులు వేసిన ఉన్న చిల్లర డబ్బులను దొంగలించుకొని పోయినట్లు, సదరు ఆలయ కమిటీ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పామూరు పట్టణ ఎస్ఐ టి కిషోర్‌బాబు కేసులు నమోదు చేశారు. పామూరు సీఐ ఎం భీమా నాయక్ ఆదేశాల మేరకు పామూరు ఎస్ఐ టి కిషోర్ బాబు తన సిబ్బంది సహాయంతో సదరు ఆలయంలో దొంగతనానికి పాల్పడినటువంటి అల్లూ బాలకృష్ణ ను శుక్రవారం ఉదయం పామూరులోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర పట్టుకుని అతని వద్ద నుండి రూ. 18,790లను రికవరీ చేసి సదరు ముద్దాయిని జేఎఫ్‌సీఎం కనిగిరి కోర్టులో హాజరు పరచడం జరిగిందన్నారు. కోర్టు వారు 14 రోజులు రిమాండ్ విధించడంతో దర్శి సబ్ జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వసుతల కల్పనే లక్ష్యం

## 15 రోజుల్లో వెంకటాచలంపల్లి సిహెచ్‌సికి సిఎస్ఆర్ నిధులతో పరికరాలు

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 17)**

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వసతుల కల్పనే లక్ష్యమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. 15 రోజుల్లో వెంకటాచలం సీ. హెచ్.సీకి సీఎస్ఆర్ నిధులతో పరికరాలు వస్తాయన్నారు. త్వరలోనే పొదలకూరు సీ. హెచ్.సీలో డయాలసిస్ సేవలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెంకటాచలం సీ. హెచ్.సీ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ వెంకటాచలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. ఆస్పత్రి ఆవరణలో అడవిని తలపించేలా ఉన్న చెట్లను తొలగించడంతో పాటు మార్చురీ గదికి సిమెంట్ రోడ్డు వేయించామన్నారు. సెంబ్ కార్ప్ కంపెనీ సహకారంతో రూ.53 లక్షలతో 15 రోజుల్లో పరికరాలు సమకూర్చబోతున్నామన్నారు.



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామనన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన పరికరాల కోసం సెంబ్ కార్ప్ కంపెనీ రూ. 1.90 కోట్లు ఖర్చుపెడుతోందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలోనే కాన్పులు జరిగేలా క్షేత్ర స్థాయి వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో త్వరలోనే మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా డయాలసిస్ సెంటర్ ప్రారంభించబోతున్నామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ ఆస్పత్రులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇటు ప్రభుత్వ నిధులతో పాటు అటు ప్రైవేటు కంపెనీల సీఎస్ఆర్ నిధులతో సాధ్యమైనన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.



# పద్ధతి మార్చు కోకపోతే కఠిన చర్యలు తప్పవు

## వాహనదారులను హెచ్చరించిన సిఐ సిహెచ్ ప్రభాకరరావు

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 17)**

యర్రగొండపాలెం సర్కిల్ పరిధిలో పలుమార్లు చెప్పిన ఆటో డ్రైవర్లు వారి పద్ధతులు మార్చుకొనడం లేదని ఇక చెప్పను అంటూ సీఐ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. గత కొద్దిరోజులుగా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు నిత్యం ఆయన ఆటో డ్రైవర్లకు తగు సూచనలు అందజేస్తూనే ఉన్నారు. కానీ వారు తమ పద్ధతులను మార్చుకొనుకపోవడంతో సిఐ సహెచ్ ప్రభాకరరావు శుక్రవారం తీవ్రస్థాయిలో వారిని హెచ్చరించారు. పరిమితికి మించి వాహనాలలో పలుమార్లు తెలియజేసిన ఆటో డ్రైవర్లు వారి పద్ధతులు మార్చుకోవటం లేదని ఆయన అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే మీ కుటుంబంతో సుమారు పది నుండి 20 కుటుంబాలు నాశనం అవుతున్నాయన విషయాన్ని పలుమార్లు మీకు తెలియజేశానని ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిమితికి మించి ఆటోలలో ఎవరిని ఎక్కించుకొనవద్దని తెలియజేస్తూనే ఉన్నానని కానీ మీరు పద్ధతులు మార్చుకోవడం లేదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పరిమితికి మించి ప్రయాణం చేస్తున్న ఆటోలపై జరిమాన విధించారు. వారి వివరాలు సేకరించారు న్యాయబద్ధంగా ఎవరైనా బాధ్యతలను విధులను నిర్వహించాలని ఇలా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే తాను ఉపేక్షించే పనిలేదని ఆయన ఆటో డ్రైవర్లను తీవ్రస్థాయిలో హెచ్చరించారు. వారి వివరాలను సేకరించారు. భవిష్యత్తులో నిబంధనలకు విరుద్ధంగా చర్యలు చేపట్టే వారిని ఏ ఒక్కరిని తాను ఉపేక్షించనని నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన సూచించారు. పరిశీలన కార్యక్రమంలో ఎస్ ఐ చౌడయ్య తో పాటు స్థానిక పోలీస్ అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.









# క్రీడల పై ప్రత్యేక దృష్టి పెడితే ఉన్నత శిఖరాలు అందుకోవచ్చు

## పొదిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ టి వెంకటేశ్వర్లు

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 17)**

క్రీడాకారులు తాము పాల్గొంటున్న ఆటలు, క్రీడలపై ప్రత్యేక దృష్టి పెడితే ఉన్నత శిఖరాలు అందుకోవచ్చని పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో 28వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల జూనియర్ సెపక్ తక్రా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడు ఉన్నత స్థాయిలో రాణించేందుకు పట్టుదలతో కృషి చేయాలి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల ప్రాధాన్యతను ఎస్ఐ వి వేమన వివరించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గురుపూడి భాస్కర్ మాట్లాడుతూ భారతదేశంలో విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి మరింత పెరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడలను మరింత ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ పొదిలిలో జరిగే క్రీడల పోటీల్లో పాల్గొన్న వారు జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మాజీ సర్పంచ్ షేక్ జిలాని సెపక్ తక్రా నిర్వాహకులు, వివిధ జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.















# నెహ్రూ యువ కేంద్ర, ఎన్ఎస్ఎస్, కేసిడిసి సంయుక్త వారోత్సవాలు







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 17)**

నెల్లూరు నగరంలోని విఆర్‌సి సెంటర్‌లో శుక్రవారం రహదారి భద్రతా వారోత్సవాలు ట్రాఫిక్ పై అవగాహన వాలంటరింగ్ పోలీస్ ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సౌత్ ట్రాఫిక్ పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి , ఎన్ ఏస్ ఏస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్, జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి, ఎస్సై హరి కృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఏస్ ఏస్ కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ నేటి నుంచి ఈ నెల 23 వరకు ఈ భద్రత వారోత్సవాలు జరుగుతాయని, యువత ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. అలానే ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ట్రాఫిక్ సమస్యలు వల్ల అనేక ఇబ్బందులు ఎదురువుతున్నాయన్నారు. వీటిని అధిగమించాలని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణగా వాహనాలు నడపాలి, మద్యం సేవించి వాహనాలు నడపటం వల్లన అనేక సమస్యలు వస్తున్నాయి అని ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు.అనంతరం ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ యువత హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వల్లన ప్రమాదాలు నివారించవచ్చు అని అలానే మొబైల్ డ్రైవింగ్ చాలా ప్రమాదకరం అని వీటి అన్నిటిమీద ప్రజలకు మన ద్వారా అవగాహన కల్పించాలి అని తెలిపారు. అనంతరం ఎన్ ఏస్ ఏస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ మాట్లాడుతూ యువత ట్రాఫిక్ నియమాలకు కట్టుబడి ఉండాలని , పెద్దవారికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలి, అలానే మొబైల్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదకరమని, ప్రజలకు వాలంటీర్ ద్వారా మీరు తెలిపారు. నెల్లూరు నగరంలోని వి.ఆర్.సి సెంటర్‌లో శుక్రవారం రహదారి భద్రతా వారోత్సవాలు ట్రాఫిక్ పై అవగాహన వాలంటరింగ్ పోలీసు ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సౌత్ ట్రాఫిక్ పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి , ఎన్ ఏస్ ఏస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్, జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి, ఎస్సై హరి కృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఏస్ ఏస్ కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ నేటి నుంచి ఈ నెల 23 వరకు ఈ భద్రత వారోత్సవాలు జరుగుతాయి అని, యువత ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలి అని, అలానే ప్రజలకు అవగాహన కల్పించాలి అని ట్రాఫిక్ సమస్యలు వల్ల అనేక ఇబ్బందులు ఎదురువుతున్నాయని, వీటిని అధిగమించాలని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణగా వాహనాలు నడపాలి, మద్యం సేవించి వాహనాలు నడపటం వల్లన అనేక సమస్యలు వస్తున్నాయి అని ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యార్దులను కోరారు. అనంతరం ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ యువత హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వల్లన ప్రమాదాలు నివారించవచ్చన్నారు. అలానే మొబైల్ డ్రైవింగ్ చాలా ప్రమాదకరం అని వీటి అన్నిటిమీద ప్రజలకు మన ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ఎన్ ఏస్ ఏస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ మాట్లాడుతూ యువత ట్రాఫిక్ నియమాలకు కట్టుబడి ఉండాలని , పెద్దవారికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలి, అలానే మొబైల్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదకరం అని ప్రజలకు వాలంటరీగ్ ద్వారా మీరు తెలియజేయాలని, ట్రాఫిక్ సమస్యలు ప్రజలకు వివరించాలని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ వై కే వాలంటీర్లు బి.సతీష్ కుమార్, కవిత, ఎన్ ఏస్ ఏస్ వాలంటీర్లు పాల్ అనంతరం ర్యాలీ నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ఎన్ వై కే వాలంటీర్లు బి.సతీష్ కుమార్, కవిత, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎన్3 రబ్బానీ మృతదేహానికి నివాళులర్పించిన ఎన్3 యాజమాన్యం



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 17)**

ప్రస్తుతం ప్రాణం పోయినా పట్టించుకోని మీడియా యాజమాన్యాలు ఉన్న ఈ రోజుల్లో, మృతుడు రబ్బాని కుటుంబానికి అండగా నిలిచేందుకు ఎన్3 న్యూస్ యాజమాన్యం ముందుకు వచ్చారు. తమ సంస్థలో పనిచేస్తున్న ఓ మండల స్థాయి రిపోర్టర్ కుటుంబ కలహాలతో క్షణికావేశానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. రబ్బానీ మృతి సమాచారం తెలుసుకుని వెంటనే పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. ఎన్3 యాజమాన్యం, డస్క్ సిబ్బంది, సహచర రిపోర్టర్లు అందరూ తన స్వగ్రామం ఏ ఎస్ పేటకు చేరుకుని రబ్బాని మృతదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చడం జరిగింది. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. మృతుడు రబ్బాని కూతురి పై కొంత మొత్తం నగదును డిపాజిట్ చేస్తామని హామీ ఇచ్చారు. తమ సంస్థలో పనిచేస్తున్న రిపోర్టర్ రబ్బాని మృతి చెందడం పట్ల సంతాపం తెలియజేస్తూ, ఆయన మృతి బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.

## సహకార డైరీ ఆవిష్కరణ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 17)**

ఆంధ్రప్రదేశ్ సహకార శాఖ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ అమరావతి 2025 సంవత్సరం డైరీ నెల్లూరు జాయింట్ కలెక్టర్ కార్తీక్ శుక్రవారం తన చాంబర్లో ఆవిష్కరించారు. సహకార శాఖ అధికారులకు రోజు వారి విధి నిర్వహణ సంబంధించి ఉపయోగపడే విధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ అధికారులు ముఖ్యులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నవోదయ ప్రవేశ పరీక్ష



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జనవరి 17)**

గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జవహర్ నవోదయ విద్యాలయం 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 6.వ తరగతి ప్రవేశ పరీక్షను శనివారం నిర్వహిస్తున్నట్లు పరీక్షా కేంద్రం ఛీఫ్ టి.శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించడానికి ఇన్విజిలేటర్లకు పరీక్షకు సంబంధించిన సలహాలు, సూచనలను ఇచ్చారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేశామన్నారు. ఈ పరీక్షా కేంద్రంలో 240 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు సెంటర్ లెవెల్ అబ్జర్వ ర్ డాక్టర్ మొర్రి. పిచ్చయ్య తెలిపారు. పరీక్షకు హాజరౌతున్న విద్యార్థులు తమ హాల్ టికెట్స్ తో పాటు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీని తీసుకోని పరీక్ష కేంద్రానికి 10.30 గంటలకు చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఓఎంఆర్‌ను బ్లూ లేదా బ్లాక్ పెన్‌తో బబుల్స్ చేయవలసి ఉంటుందన్నారు.

# అమిత్ షా గో బ్యాక్

# కేంద్ర మంత్రివర్గం నుండి అమిత్ షా వై తొలగాలి

### 19న రాష్ట్రానికి అమీషా రాకను వ్యతిరేకిస్తూ నిర్వహించే నిరసనలను జయప్రదం చేయండి

### వామపక్ష పార్టీల నాయకుల పిలుపు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 17)**

పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఈ నెల 19వ తేదీన విజయవాడ రాకను వ్యతిరేకిస్తూ జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ దేశంలో బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి బదులుగా ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని అమలు చేసే దిశగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ధ్వజమెత్తారు. అందులో భాగంగానే కేంద్ర హెూమ్ శాఖ మంత్రి ప్రణాళిక అబద్ధంగా అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ ని అవమానించడం అంటే రాజ్యాంగాన్ని అవమానించడమేనన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనలో తమ వైఫల్యాండ్లను కప్పుపుచ్చుకునేందుకు కులాల మధ్య, మతాల మధ్య విద్వేషాలు రేపుతోందన్నారు. రాష్ట్రానికి అమిత్ షా రాగలరు నిరసిస్తూ ఈ నెల 19న వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో ప్రజలు విరుగుగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, ఆర్ వెంకట్రావ్, ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కె మాబు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకురాలు లలిత కుమారి, తదితరులు పాల్గొన్నారు.







## శాశ్వత సభ్యత్వం తీసుకున్న వరికుంటపాడు మండల యువ నాయకులు వడ్లమూడి నాగేంద్ర




**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 17)**

తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం పట్ల నాయకులు ఆసక్తి చూపాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న వేంపాడు పంచాయతీ అశోక్ నగర్ గ్రామ యువ నాయకుడు వడ్లమూడి నాగేంద్రని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యేకంగా అభినందించారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆకుపాటి






**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 17)**

యువతకు ఎంతో ఉత్సాహంగా ఇచ్చే టోర్నమెంట్లు బహుమతులు ప్రధాన ఉత్సవంలో పాల్గొన్న ప్రకాశం జిల్లా ఎంపీటీసీ అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ పామూరు మండలంలోని గోపాలపురం, సిఎస్‌పురం, గ్రామాల్లో యువత పిలుపుమేరకు విచ్చేసి యువత అన్ని రంగంలో రాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం యువకులు, సిఎస్పురం యువకులు, ఆకుపటి వెంకటేష్ మిత్రులు పాల్గొన్నారు.

## మెగా క్రికెట్ టోర్నమెంట్ బహుమతులు ఇస్తున్న మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బోయళ్ల

**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 17)**

సీఎస్‌పురం గ్రామంలో సిఎస్పురం యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేఎస్ రాయల్, ఎల్వీ ప్రసాద్ మెగా క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి బహుమతులు అందించారు. యువతకు ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండడానికి టోర్నమెంట్ అనేది చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తోట అశోక్ ,బోయిన రాయుడు ,తోట చిన్న ,తోట నారాయణ, ఎస్ ఎస్ వాసు, సంగిశెట్టి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.






## నెల్లూరు కలెక్టర్‌ను కలిసిన కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 17)**

శుక్రవారం నెల్లూరు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్‌ని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, అపరిష్కృతంగా ఉన్న వివిధ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. వాటి పట్ల జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

## రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి






**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 17)**

నెల్లూరులో శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో అమ్మవారిని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దర్శించుకున్నారు. సంప్రదాయ స్వాగతం పలికిన అధికారులు. ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం పలికారు. శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆనందంగా ఉండాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆకాంక్షించారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com